

# తాజ్ మహల్

"ఇది మన ప్రేమకు చిహ్నం" అన్నాడతడు. అతని చేతిలో పాలరాయితో చేసిన తాజ్‌మహల్ బొమ్మ అందంగా ఉంది. "వెరీ స్వీట్!" అని అతని గుండెలో తలదాచుకుంది..."ఆ తాజ్ మహల్‌ని ఏ విల్లోనో..." అన్నాడతడు. ఎందుకో ఆమె కళ్ళు చెమర్చాయి...రేడియో మీద ఉన్న తాజ్‌మహల్ కింద పడింది.

దమ్మతమరి సంజీవరావు

"రామారావు ఇక అట్టేకాలం బ్రతకడు" అని అన్నది ఎవరో కాదు.

అతనికి రోజూ మందులు ఇచ్చిపోయే డాక్టరు. ఆరు నెలలు బ్రతికితే ఎక్కువ అన్నాడు. అదృష్టం ఉంటే బ్రతికి బయటపడి, ఇల్లు కట్టవచ్చని కూడా అతనే అన్నాడు.

అతనికి అదృష్టంమీద నమ్మకం లేదు. అయినా, తన అదృష్టం బాగుపడుతుందని అలా చెప్పాడు.

ఈ విషయం రామారావుకి కూడా తెలుసు

అతనికి ఈ విషయం ఎవరూ చెప్పలేదు. డాక్ట

మనస్సు చదివి అర్థం చేసుకున్నాడు.

మంచంమీద పడుకున్నాడు రామారావు. పక్క




మతిమరుపు రోగం కుదర్చడానికి ఒక ప్రొఫెసరు మందు కనిపెట్టారు. ఏయే ద్రవ్యాలు ఏయే పాళ్ళలో వేసినది గుర్తుగా వ్రాసి ఉంచుదామనుకుంటూనే దాన్ని మరిచి పోయాడు ఆయన. దానిని తన పెంపుడుకుక్కమీద ప్రయోగించారు. అది అద్భుతమైన ఫలితాన్ని ఇచ్చింది! కొంతసేపు అయిన తరవాత కుక్కమీద ప్రయోగించినది ఏమి మందో గుర్తు రాక ప్రొఫెసరుగారు ఆలోచనలో పడ్డారు. . .

మెత్తగా ఉంది. ఫేన్ గాలి చల్లగా ఒంటికి తగులుతూంది.

అయినా రామారావుకు నిద్దుర పట్టటం లేదు. దానికి కారణం తెలియలేదు.

రాత్రింతా అంతా నొప్పిగా ఉన్నట్టుంది. ఆ బాధకన్న హృదయంలో రగిలే మంటల బాధ ఎక్కువ.

ఆలోచనా ప్రవాహం ధాటికి రామారావు మనసు తట్టుకోలేకపోతూంది.

గోడ గడియారం పది గంటలు కొట్టింది.

"పది." గొణుక్కున్నాడు రామారావు.

మళ్ళీ ఆలోచనలు.

"బావా!" సన్నగా పిలుపు.

"ఆఁ!" కళ్ళు తెరిచి చూశాడు.

ఎదురుగా నీరజ.

చేతిలో గ్లాసు.

మాత్ర తీసుకోవా లిప్పుడు.

గ్లాసు బల్లమీద పెట్టి ఎడం చేతిని రామారావు వీపుమీద వేసి మెల్లిగా కూచోబెట్టింది నీరజ.

ఎముకలగూడు మీద అందమయిన చేయి.

అయినా రామారావుకు ఏ రకమయిన అనుభూతులు లేవు.

ఆ రోజులు పోయాయి. మాత్ర నోట్లో వేసుకున్నాడు. గ్లాసుడు నీళ్ళు తాగాడు.

నీరజ వెళ్ళిపోయింది.

"నీరజా!" మూతిలోంచి వచ్చినట్టుంది స్వరం.

వెడుతున్న నీరజ ఆగి వెనక్కి తిరిగింది. 'ఏమిటి, బావా' అన్నట్టున్నాయి ఆమె చూపులు.

"జానకి రాలేదా?" రామారావు ప్రశ్న.

"అక్కయ్యా ... వచ్చింది." తడబడుతూ జవాబు చెప్పింది.

"ఆఖరికి నువ్వుకూడా నన్ను మభ్యపెట్టాలని చూస్తున్నావా, నీరజా?"

"బావా." ఆర్ద్రంగా పలికింది.

"నిజం నాకు తెలుసు, నీరజా! జానకి ఇంకా ఇంటికి రాలేదు. ఏ క్లబ్బుకో, సినిమాకో వెళ్ళి ఉంటుంది."

"ఆలోచనలు పెట్టుకోకు, బావా! ఆరోగ్యం పాడవుతుంది. ప్రశాంతంగా నిద్రపో." వేడుకుంటున్నట్టుగా అంది నీరజ.

"ప్రశాంతత! హుఁ! ఆ సమయం ఇక రాదు. దాని కోసం ఆశించటం ఎండమావిలో నీళ్ళు వెదకటం లాంటిదే." నిరుత్సాహంగా అన్నాడు రామారావు.

"అంత నిరాశ చెందకు, బావా!"

"ఆశానిరాశలు ఇక ఈ బ్రతుక్కి అనవసరం, నీరజా! ..." దగ్గుతెర అడ్డం వచ్చింది.

మెలికలు తిరిగిపోయాడు రామారావు.

కానేపటికి సర్దుకున్నాడు.

నోట్లోనించి రక్తం కారుతూంది.

"బావా ... రక్తం." భయపడుతున్నట్టుగా అంది నీరజ.

"అవును ... రక్తం. నెల రోజులనుండి ఇదొకటి మొదలు."

"నెల రోజులా?" ఆశ్చర్యంగా అడిగింది.

"మరి నాకు చెప్పలేదేం, బావా?" ఫిర్యాదు చేస్తున్నట్టుగా లేదు. ఆ గొంతులో ఎంతో బాధ నిండివున్నట్టుంది.

కన్నీళ్ళు ఆపుకోవాలని ఆమె చేసిన ప్రయత్నం వ్యర్థమయింది.

"నన్ను నిన్ను కూడా బాధపెట్టడం ఎందుకూ? బాధలు భరించడానికి పుట్టిన మనిషిని నేను."

ఇక వినలేకపోయింది నీరజ.

"నువ్వు పడుకో, బావా! అప్పుడే పది దాటింది. ఆలోచనలు పెట్టుకోకు." తలగడ సర్ది రామారావును పడుకోబెట్టింది నీరజ.

నీరజ వెళ్ళిపోయింది.

రామారావును ఆలోచనలు ఆక్రమించుకున్నాయి.

గతం గుర్తుకి వస్తూంది.

• • •

సముద్రం హోరుమంటూంది.

అలలు ఉవ్వెత్తున పైకి లేస్తున్నాయి.

మళ్ళీ విరిగి నీటిలో కలిసిపోతున్నాయి.

గాలి రివ్వున వీస్తూంది.

ఒక అమ్మాయి.

ఒక అబ్బాయి.

చెట్టాపట్టాలు వేసుకుని సముద్రపు టొడ్డున నడుస్తున్నారు.

గాలికి అమ్మాయి పైటచెంగు తెరచాపలా కదులుతూంది.

అబ్బాయి వెంట్రుకలు నాట్యమాడుతున్నాయి. మాటిమాటికీ వెంట్రుకలు సర్దుకుంటున్నా డతను.

ఇంతకీ —

అమ్మాయి జానకి.

అబ్బాయి పేరు రామారావు.

ఇసక మెత్తగా ఉంది.

నడుస్తుంటే కాళ్ళు పూడుకుపోతున్నాయి.

ఇద్దరూ ఒక్కసారి వెనక్కి తిరిగి చూశారు.

పాదాల గుర్తులు జంటగా కనుచూపు మేరకు కనిపిస్తున్నాయి.

"అబ్బ! ఎంత దూరం నడిచి వచ్చాం!" ఆశ్చర్యంగా అన్నాడు రామారావు.

"అవును. చాలా దూరం నడిచి వచ్చాం" అంది జానకి.

"ముందుకు నడుద్దామా?" అడిగా డతను.

"ఓ!"

మళ్ళీ నడవసాగారు.

"ఇలా ఎంత దూరం?" జానకి అడిగింది.

"చివరిదాకా!" రామారావు సమాధానం.

"అంత దూరమే?"

"ఏం, భయమా?"

"నువ్వు పక్కనుండగా నా కేం భయం?"

"అయితే ఎప్పుడూ నీ పక్కనే ఉండనా?" ఆశగా అడిగాడు.

"ఓ యస్. అభ్యంతరం లేదు."

"జానకీ!"

"ఊఁ!"

"మనం పెళ్ళిచేసుకుందాం." ఆమె చేతిని మృదువుగా నొక్కాడు.

విచిత్రంగా చూసిం దతనివైపు.

కళ్ళతో నవ్వా డతను.

"పెళ్ళా?"

"అవును. ఏం?"

"పెళ్ళిమీద నాకు నమ్మకం లేదు. కాని, జీవితాంతం నీతో కలిసి జీవించడానికి అభ్యంతరం లేదు. పైగా, ఇష్టం కూడా."

"అంటే?" అర్థంకానట్టు చూశా డతను.

"మనం పెళ్ళిచేసుకుని దంపతుల్లా కాకుండా ప్రేమికుల్లా కాపురం చేయడం అన్న మాట."

"జానకీ! పెళ్ళి ఓ బంధంలాంటిది. అది బంధాన్ని గట్టిపరుస్తుంది. అనురాగాన్ని పెంపొందిస్తుంది."

"సరే, నీ ఇష్టం. కాని, ఒక్క షరతు."

"ఏమిటది?"

"ఆడంబరాలు లేకుండా రిజిస్ట్రాఫీసులో జరగాలి."

"అలాగే."

ఆమెను దగ్గరికి తీసుకున్నాడు రామారావు.

పెళ్ళి జరిగిపోయింది.

మంగళసూత్రం లేదు!

మంత్రాలు లేవు!

సన్నాయి లేదు!

బంధువులు లేరు!

అయినా పెళ్ళి జరిగిపోయింది.

విహార యాత్రకు బయలుదేరారు.

బృందావనంలో రాధాకృష్ణుల్లా విహరించారు.

మెరీనాలో షికార్లు కొట్టారు.

ఢిల్లీ వెళ్ళి రాజనగరును సందర్శించారు.

ఆఖరుగా ఆగ్రా వచ్చారు.

వెన్నెల రాత్రి.

వెన్నెల తాజమహల్పై పడి, దాని అందాన్ని మరింత ఇనుమడింపచేస్తూంది.

తాజమహల్ నీడ యమునపై పడి విచిత్రంగా

(తరువాయి 39 వ పేజీలో)

# తాజ్ మహల్

( 35 వ పేజీ తరువాయి)

కదులుతూంది!

"జానకీ!" రామారావు పిలిచాడు.

"ఊఁ!" స్వప్నావస్థలో నుండి జవాబిచ్చింది జానకి.

"ఇది మన ప్రేమకు చిహ్నం."

అతనివేపు చూసింది.

అతని చేతిలో పాలరాతితో చేసిన తాజ్ మహల్ బొమ్మ అందంగా ఉంది.

"వెరీ స్వీట్!" అతని గుండెల్లో తల దాచుకుంది జానకి.

'జీవితం ఇంత మధురంగా ఉంటుందనుకోలేదు' అనుకున్నాడు రామారావు, జానకి తలమీద వేయిచేసి నిమురుతూ.

రెండు రోజుల తరవాత విశాఖపట్నం తిరిగి వచ్చారు.

మరో రెండు నెలలు హాయిగా గడిచిపోయాయి.

ఓ రోజు రామారావుకు విపరీతంగా దగ్గు వచ్చింది.

డాక్టరు దగ్గిరికి వెళ్లారు.

డాక్టరు చెప్పింది విని విభ్రాంతులయారు.

రామారావుకు క్షయ!

"నువ్వు నన్ను మోసంచేశావు" అంది జానకి.

"ఏమిటి?" ఆశ్చర్యపోతూ అడిగాడు రామారావు.

"ముందే ఎందుకు చెప్పలేదు?" అంది జానకి.

"ఇప్పటిదాకా ఆ విషయం నాకు తెలియనే తెలియదు" అన్నాడు రామారావు.

అంతే.

కడివెడు పాలలో ఒక్క చుక్క విషం కలిసింది.

జానకి రామారావుకు దూరంగా మెలగసాగింది.

తెలియకుండానే వారిద్దరి మధ్య దూరం ఎక్కువయి పోసాగింది.

• • •

తలుపు దగ్గిర శబ్దమయింది.

నీరజ తలుపు తెరిచింది.

జానకి లోపలికి వచ్చింది.

"అక్కయ్యా!"

తన గదిలోకి వెళుతున్న జానకి ఆగిపోయింది.

"ఇప్పుడు టైమ్ ఎంతయింది?"

"పన్నెండుకు పది నిమిషాలు తక్కువ."

"ఇంతాలస్యం అయిందేం?"

"కొత్తగా అడుగుతున్నావా?"

"ఆలస్యం తప్పింది కాదు."

"అయితే విను. క్లబ్‌లో ఫ్యాషన్ షో. తరవాత హోటల్లో డిన్నర్. అంతా పూర్తి అయ్యేసరికి ఈవేళయింది."

"ఇంట్లో బావగారు అలా ఉంటే సినిమాలకీ, డిన్నర్లకీ వెళ్ళడానికి నీకు ఎలా బుద్ధి పుట్టింది?"

"ఏమిటం నీ ఉద్దేశం?" అనుమానంగా అడిగింది జానకి.

"బావ మంచంమీద ఉంటే నువ్విలా బయట తిరుగుతున్నావేం?"

"జీవితాన్ని అనుభవించటం నేర్చుకోవాలి, నీరజా."

"నీకు ఎన్ని చెప్పి ఏం లాభంలే? నీ దగ్గర స్త్రీ హృదయం కాదు. హృదయంలేని పాషాణానివి నువ్వు."

చెంప ఛెళ్ళుమంది.

"నీరజా, ఎవరి హద్దుల్లో వారుండడం మంచిది."



ఎడారి ఓడ

ఫొటో — బి. ఆర్. కె. మురళి (న్యూ ఢిల్లీ - 10)

నీరజ కళ్లలో నీళ్లు.

జానకి వెళ్లిపోయింది.

"జానకీ!" లేని సత్తువ తెచ్చుకుని పిలిచాడు రామారావు.

"ఏమిటి?" పొడిగా అంది జానకి.

"ఇక నేను బ్రతకను" అన్నాడు రామారావు.

"పదే పదే ఆ మాట అనడం దేనికి?"

"జానకీ! నన్ను క్షమించు. నీ ఆశయాలకు అడ్డుగా నిలిచాను. కానీ ఒకటిమాత్రం నిజం. నిన్ను మోసం మాత్రం చెయ్యలేదు."

జానకి మాట్లాడలేదు.

"నీరజా! పేపరూ, పెన్నూ ఇటివ్వు."

తెచ్చి ఇచ్చింది నీరజ.

ఏదో రాశాడు రామారావు. "జానకీ, దీనిపై సంతకం చేయి. తరవాత నీ ఇష్టం. ఒక్క మాట... ఆ తాజ్‌మహల్‌ను నీ దగ్గరే ..."

మరి చెప్పలేకపోయాడు రామారావు.

కాగితం అందుకుంది జానకి.

"కోర్టువారికి,

నా భర్త అనారోగ్య కారణంగా నాకు విడాకు లిప్పించవలసిందని కోరుతున్నాను."

ఎందుకో జానకి కళ్ళు చెమర్చాయి.

ఆ గదిలోంచి పరిగెత్తుకుంటూ వెళ్లిపోయింది.

• • •

తెల్లవారి పూర్తి కాగానే మెలకువ వచ్చింది రామారావుకు.

"ఎవరూ?" నీరసంగా అడిగాడు.

సమాధానం లేదు.

"నీరజా?"

"నేను జానకిని." మెల్లిగా సమాధానం.

"జానకీ, నువ్వా?"

"నేనే. నీ జానకిని."

"జానకీ!"

"నన్ను క్షమించు."

నవ్వాడు రామారావు.

ఆ నవ్వులో జీవం ఉంది.

విసురుగా గాలి వచ్చింది. రేడియోమీద ఉన్న తాజ్‌మహల్ కింద పడింది.

అంత ఎత్తునుండి పడినా అది విరగలేదు. ★